సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242

రిపోర్టర్లు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దిగ్విజయంగా నడపబడుచున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్‌లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449
సంచలన దినపత్రిక హంస కలం వార్త PRGI :T/TG/2026/0126/4786/1242

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 37 ,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-. శనివారం 21-02-2026



## ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది: షర్మిల

### మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం

**గంజాయి మత్తులోనే ఈ దారుణం జరిగిందని ఆరోపణ**

**డ్రగ్స్‌ను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శ**

**గంజాయిపై ఉక్కుపాదం మోపాలని సీఎం చంద్రబాబుకు డిమాండ్**

**బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి**

అమరావతి: మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచారం అత్యంత దారుణమని, గంజాయి మత్తులో ముక్కుపచ్చలారని పసిబిడ్డపై జరిగిన ఈ పైశాచిక ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మిగతా.. 2లో

కల్తీ నెయ్యి అంశంపై

## చర్చకు సిద్ధం...

ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి: అనిత




- రసాయనాలతో నెయ్యి తయారు చేశారని సిట్ రిపోర్ట్ ఇచ్చిందన్న అనిత
- పింక్ డైమండ్ పేరుతో గతంలో సభా సమయం వృథా చేశారని మండిపాటు
- సాక్షిలో రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని ఎద్దేవా

## విశాఖ తీరంలో నౌకాదళ విన్యాసాలు.. ఐఎన్ఎస్ సుమేధపై రాష్ట్రపతి, సీఎం ప్రయాణం

### ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ వేడుకలకు హాజరైన ద్రౌపది ముర్ము

వేడుకల్లో కదం తొక్కిన 71 యుద్ధ నౌకలు

ప్రత్యేక ఆకర్షణగా 19 విదేశీ నౌకలు



అమరావతి: విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పాటు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా నౌకాదళ సిబ్బంది నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె ఐఎన్ఎస్ సుమేధ యుద్ధ నౌకలో ప్రయాణించారు. రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. సముద్ర అలలపై వరుసగా నిలిచిన యుద్ధ నౌకలను వారు వీక్షించారు.



71 యుద్ధ నౌకల విన్యాసాలు..

ఈ ఫ్లీట్ రివ్యూలో భారత నావికాదళ సత్తాతో పాటు ప్రపంచ దేశాల నౌకలు కూడా కదం తొక్కాయి. ఆరు వరుసల్లో మొత్తం 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. భారత నేవీకి చెందిన 45 నౌకలతో పాటు కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ మరియు పరిశోధన నౌకలు ఇందులో పాల్గొన్నాయి. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ వంటి వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విశాఖ సముద్ర తీరం యుద్ధ నౌకల గర్జనలు, నావికాదళ విన్యాసాలతో సందడిగా మారింది. దేశ రక్షణలో నౌకాదళం పోషిస్తున్న కీలక పాత్రను ఈ వేడుక ప్రతిబింబించింది. మిగతా.. 2లో

# త్వరలో క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తా...

### అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక

- ★ చెత్త కనిపిస్తే సహించేది లేదు
- ★ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష
- ★ ఆదాయం పెంపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశం



హైదరాబాద్: రాజధాని పరిధిలోకి వచ్చే మూడు నగరపాలక సంస్థల పరిధిలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. త్వరలోనే తాను పరిశీలనకు వస్తానని, అపరిశుభ్రంగా కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మూడు కార్పొరేషన్ల కమిషనర్లు ఉదయం 6 గంటల నుంచే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. మిగతా.. 2లో

## బాల్క సుమన్ అరెస్ట్ ను ఖండించిన హరీశ్ రావు




- కాంగ్రెస్ పార్టీ మురుగు రాజకీయాలు చేస్తోందన్న హరీశ్
- చట్టాలను తుంగలో తొక్కుతోందని విమర్శ
- ఛైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో ఆక్రమించుకుంటున్నారని మండిపాటు

## చైనా రోబోను మనదిగా చూపించి అవమానించారు..

### చైనా మీడియా ఎగతాళి చేస్తోంది



ఏఐ ఇంపాక్ట్ సదస్సులో గల్గోటియాస్ వర్సిటీ స్టాల్ ఏర్పాటు

చైనా అభివృద్ధి చేసిన రోబోను తమదిగా పేర్కొంటూ స్టాల్‌లో ప్రదర్శన

కేంద్రం పీఆర్ స్టంట్స్ చేస్తోందని రాహుల్ గాంధీ ఆగ్రహం

చైనా అభివృద్ధి చేసిన రోబోను మనదిగా చూపించారని ఆగ్రహం

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం చైనా రోబోడాగ్‌ను తాము అభివృద్ధి చేసినట్లుగా పేర్కొంటూ ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సదస్సులో నుంచి గల్గోటియాస్ విశ్వవిద్యాలయానికి మిగతా.. 2లో

## నేను భారత్‌కు వస్తానో, రానో తెలియదు..


### ఎందుకంటే!: బాంబే హైకోర్టుకు తెలిపిన విజయ్ మాల్యా




బ్రిటన్ దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నట్లు వెల్లడి

ఎప్పుడు తిరిగి వస్తానో తెలియదన్న విజయ్

## టీ20 వరల్డ్ కప్: నమీబియాపై భారీ విజయం... సూపర్-8లోకి పాకిస్థాన్




టీ20 వరల్డ్ కప్‌లో సూపర్ 8 దశకు అర్హత సాధించిన పాకిస్థాన్

నమీబియాపై 102 పరుగుల భారీ తేడాతో ఘన విజయం


పాక్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ అజేయ సెంచరీతో విధ్వంసం

## ఆర్యవైశ్య కార్పొరేషన్ లోగో ఆవిష్కరణ

### మార్చి నెలలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన శ్రీ వాసవీ మహా శక్తి మహోత్సవం..

**సామూహిక పారాయణ కార్యక్రమానికి రావాల్సిందిగా ఉప ముఖ్యమంత్రికి ఆహ్వానం**

**సుమారు 45 వేల మంది హాజరయ్యే ఈ కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించబోతోంది**




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ అధికారిక లోగోను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్త ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, బెల్దే శ్రీధర్, ఆకుల రమాకాంత్, సరాపు సంతోష్, బచ్చు చైతన్య, పార్సి ప్రకాష్, దారం సతీష్, నల్మాస్ దేవేందర్, రావికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మార్చి నెలలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన శ్రీ వాసవీ మహా శక్తి మహోత్సవం.. సామూహిక పారాయణ కార్యక్రమానికి రావాల్సిందిగా ఉప ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికారు. సుమారు 45 వేల మంది హాజరయ్యే ఈ కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించబోతోందని వివరించారు.

## సీఎం కప్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం




- ★ గ్రామీణ క్రీడలను బలోపేతం చేయమే
- ★ గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా సీఎంకప్
- ★ దాదాపు 4.6 లక్షల క్రీడాకారులు నమోదు చేసుకున్నారని, వారిలో 22,000 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం

హైదరాబాద్: సీఎం కప్2026 ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావలసిందిగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందింది. మిగతా.. 2లో

## మేం కూడా లడ్డూపై చర్చిద్దామనే కోరుతున్నాం

తిరుమల లడ్డూపై శాసనమండలిలో చర్చించాలన్న బొత్స సత్యనారాయణ

ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే అని డిమాండ్

వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలన్న బొత్స



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. మండలి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అసత్య మిగతా.. 2లో

## భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం: సుందర్ పిచాయ్

భారత్ ఒక గొప్ప సాంకేతిక పరివర్తన దశలో ఉందన్న సుందర్ పిచాయ్




దేశ భవిష్యత్తును ఏఐ నిర్దేశించబోతోందని ఉద్ఘాటన

ప్రధాని మోదీతో భేటీ, ఏఐపై సహకారానికి చర్చలు

గూగుల్ జెమినైకి భారత్ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి అని వెల్లడి

## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం...

తిరుపతి: తిరుమల లడ్డూలోని కల్తీ నెయ్యి వ్యవహారంపై సభలో చర్చించాలని వైసీపీ పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని అన్నారు. చర్చకు ఆధారాలతో రావాలని వైసీపీకి సవాల్ విసిరారు. ప్రజాహితం కోసం ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు సవాల్ విసిరారు. అది నెయ్యి కాదు, రసాయనాల మిశ్రమమని సిట్ రిపోర్ట్ తేల్చిందని తెలిపారు. చర్చకు సిద్ధమని సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు. దేవుడంటే వైసీపీ సభ్యులకు భక్తిభావం లేదని... పాల సేకరణ కూడా లేని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఇచ్చారని అనిత మండిపడ్డారు. ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని అన్నారు. గతంలో పింక్ డైమండ్ పేరుతో సభా సమయాన్ని వృథా చేశారని... అధికారుల విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పారు. వేంకటేశ్వరస్వామితో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్ రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని అనిత దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో యాడ్స్ రూపంలో సాక్షికి రూ. 600 కోట్ల ప్రజాధనాన్ని చెల్లించారని విమర్శించారు. మదనపల్లి చిన్నారి హత్య కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని... తప్పు చేశాడు కాబట్టే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.

## బాల్క సుమన్ అరెస్ట్ ను ఖండించిన హరీశ్ రావు

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మురుగు రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... క్యాతనపల్లిలో బీఆర్ఎస్‌కి పూర్తి మెజారిటీ వచ్చినా కాంగ్రెస్ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరును యావత్ తెలంగాణ అసహ్యించుకుంటోందని అన్నారు. అధికార బలం, ధన బలంతో చట్టాలను కాంగ్రెస్ తుంగలో తొక్కుతోందని విమర్శించారు. పోలీసులు కూడా అధికార పార్టీకి పూర్తిగా సహకరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక చర్యలను అడ్డుకున్నందుకు దళిత నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని ఖండిస్తున్నామని హరీశ్ రావు పేర్కొన్నారు. "జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్ కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు. అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదు" అని ఆయన మండిపడ్డారు. క్యాతనపల్లి, తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును కాంగ్రెస్ గౌరవించలేదని దుయ్యబట్టారు. చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని ఆరోపించారు. భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని విమర్శించారు.

## టీ20 వరల్డ్ కప్: నమీబియాపై భారీ విజయం...

### సూపర్-8లోకి పాకిస్థాన్

ఢిల్లీం టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ సూపర్ 8 దశకు అర్హత సాధించింది. కొలంబో వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో 102 పరుగుల భారీ తేడాతో పాక్ ఘన విజయం అందుకుంది. ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ (100 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగడం ఈ మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచింది. 200 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియా 97 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో గ్రూప్-ఏలో టీమిండియా తర్వాత పాకిస్థాన్ 4 మ్యాచ్ ల్లో 3 విజయాలతో రెండో స్థానంలో నిలిచింది. ఒకవేళ నమీబియాపై పాకిస్థాన్ ఓడిపోయి ఉంటే అమెరికా జట్టుకు సూపర్-8 అవకాశం ఉండేది. అయితే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్ లో పాక్ సత్తా చాటింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఆరంభంలోనే ఓపెనర్ సయీమ్ అయూబ్ (14) వికెట్‌ను కోల్పోయినా, మరో ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ సల్మాన్ అఘా (38)తో కలిసి రెండో వికెట్‌కు 67 పరుగులు జోడించాడు. ఆద్యంతం దూకుడుగా ఆడిన ఫర్హాన్ కేవలం 58 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 100 పరుగులు సాధించాడు. చివర్లో షాదాబ్ ఖాన్ (22 బంతుల్లో 36 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు చేసింది. నమీబియా బౌలర్లలో జాక్ బ్రాసెల్ 2 వికెట్లు తీశాడు. అనంతరం 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా ఏ దశలోనూ లక్ష్యం వైపు సాగలేదు. పాకిస్థాన్ బౌలర్ల ధాటికి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులో లౌరెన్ స్టీన్‌క్యాంప్ (23), అలెగ్జాండర్ వోల్షెంక్ (20) మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో నమీబియా 17.3 ఓవర్లలో 97 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ బౌలర్లలో ఉస్మాన్ తారిఖ్ కేవలం 16 పరుగులిచ్చి 4 వికెట్లతో సత్తా చాటగా, ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్ 19 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ నవాజ్, సల్మాన్ మీర్జా చెరో వికెట్ తీశారు. ఈ భారీ విజయంతో పాకిస్థాన్ పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని పదిలం చేసుకుని సూపర్ 8 బెర్తును ఖాయం చేసుకుంది. గ్రూప్-ఏ నుంచి ఇప్పటికే టీమిండియా అర్హత సాధించగా, ఇప్పుడు పాకిస్థాన్ రెండో జట్టుగా ముందంజ వేసింది. మరోవైపు, టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ ఓడిపోయిన నమీబియా ఇంటిముఖం పట్టింది.

## నేను భారత్‌కు వస్తానో, రానో తెలియదు.. ఎందుకంటే!:

### బాంబే హైకోర్టుకు తెలిపిన విజయ్ మాల్యా

ఢిల్లీ: భారతీయ బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టి లండన్ పారిపోయిన వ్యాపారవేత్త విజయ్ మాల్యా తాను భారత్‌కు తిరిగి రాలేనని బాంబే హైకోర్టుకు తెలియజేశారు. తాను భారత్‌కు ఎప్పుడు తిరిగి వస్తానో తెలియదని అన్నారు. తాను బ్రిటన్ దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నాయని, అందుకే ఎప్పుడు తిరిగి వచ్చేది చెప్పలేనని తెలిపారు. ఈ మేరకు విజయ్ మాల్యా తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ బాంబే కోర్టులో ఒక స్టేట్‌మెంట్‌ను సమర్పించారు. మాల్యా దగ్గర యాక్టివ్ ఇండియన్ పాస్‌పోర్టు లేదని, అదేవిధంగా దేశం దాటి వెళ్లకుండా ఇంగ్లండ్, వేల్స్ కోర్టుల ఆంక్షలు ఉన్నాయని కోర్టుకు సమర్పించిన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు. బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అంఖద్‌లతో కూడిన ధర్మాసనం గత వారం విజయ్ మాల్యా పిటిషన్‌పై విచారణ జరపడానికి నిరాకరించింది. తనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. అయితే మాల్యా భారత్‌కు రాకుండా ఈ పిటిషన్‌పై విచారణ జరపలేమని స్పష్టం చేసింది. మాల్యాకు భారత్‌కు తిరిగొచ్చే ఉద్దేశం ఉందా, లేదా? అని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో మాల్యా తన తరఫు న్యాయవాది ద్వారా బాంబే హైకోర్టులో తాజా స్టేట్‌మెంట్‌ను సమర్పించారు. ఈ పిటిషన్ విచారణ జరిపేందుకు ఆయన ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం లేదంటూ అమిత్ దేశాయ్ కోర్టులో వాదనలు వినిపించారు.

## భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం: సుందర్ పిచాయ్

ఢిల్లీ: భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లబ్ధి పొందేందుకు భారతదేశం ప్రత్యేకమైన స్థితిలో ఉందని, అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళుతున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది: షర్మిల

### మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం

మొదటి పేజి తరువాయి

ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు ఏరులై పారుతున్నాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనమని షర్మిల ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై డేగ కన్ను పెట్టామని, ఉక్కుపాదం మోపుతామని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడమంతా ఆర్భాటమేనని విమర్శించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారమంతా తూతూ మంత్రంగానే మిగిలిపోయిందని ఆమె దుయ్యబట్టారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు. బాధిత బాలిక కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో వ్యక్తిగతంగా దృష్టి సారించాలని, గంజాయి, డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని షర్మిల స్పష్టం చేశారు.

## త్వరలో క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తా...

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లలో తాను పర్యటిస్తానని, ఎక్కడైనా చెత్త కనిపిస్తే సహించేది లేదన్నారు. ఆదాయం పెంపునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు నగరంలోని కూడళ్లు, ఇతర ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని, వాటిపై సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు వాణిజ్య ప్రకటనలు ఇవ్వడం ద్వారా ఆదాయం వచ్చే మార్గాన్ని పరిశీలించాలన్నారు. ముంబయి, అహ్మదాబాద్, బెంగళూరులలో ప్రకటనల ద్వారా వస్తున్న ఆదాయం.. ఇక్కడ వస్తున్నదాన్ని బేరీజు వేయాలని, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా వ్యవహరిస్తున్న ప్రకటనలదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రకటనల్లో ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు పదిశాతం కేటాయించాలని సూచించారు. ఈ సందర్భంగా పీపీపీ, ఇతర నమూనాల్లో ఆదాయం సమకూర్చుకునే అంశంపై అధికారులు ముఖ్యమంత్రికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీన్ని పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. మల్టీలెవల్ పార్కింగ్‌పై అధ్యయనం చేయాలని, నెక్లెస్‌రోడ్డు పక్కన ఇలాంటి మల్టీలెవల్ పార్కింగ్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో వీధి దీపాల నిర్వహణకు ఏకరూప పద్ధతిని అనుసరించాలన్నారు. మూడు నగర పాలక సంస్థల పరిధిలోని పార్కుల వివరాలు సేకరించి వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లకు త్వరలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని, తాను కూడా హాజరై వారితో మాట్లాడతానని సీఎం తెలిపారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనర్లు ఆర్వీ కర్ణన్, సృజన, వినయ్‌కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డేటా సెంటర్లకు రాయితీలపై అధ్యయనం చేయాలి

వివిధ రాష్ట్రాలు డేటా సెంటర్లకు ఇస్తున్న రాయితీలపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చిన సంస్థలు, వారికి అవసరమైన భూమి, ఇతర వసతులపై సీఎం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. "రైతులు సంతృప్తి చెందేలా భూ పరిహారం నిర్ణయించాలి. పరిశ్రమలకు సకాలంలో భూమి, ఇతర వసతులు అందుబాటులో ఉంచితే పనులు త్వరగా చేసుకుంటారు" అని సీఎం పేర్కొన్నారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సంజయ్‌కుమార్, నవీన్ మిత్తల్, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక పాల్గొన్నారు.

## సీఎం కప్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమం ఫిబ్రవరి 20న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాల అభివృద్ధి, మత్స్య, యువజన సేవలు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి , క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ డాక్టర్ సోనిబాలా దేవి కలిసి ముఖ్యమంత్రికి అధికారిక ఆహ్వానం అందజేశారు. సీఎం కప్ పేరుతో ఏజెంటిక్ ఏఐ కాల్ సెంటర్ కార్యక్రమం మరియు 'నిలమణి' అనే మొబైల్ యాప్‌ను సచివాలయంలో డిప్యూటీ ముఖ్యమంత్రి, మంత్రి వి. శ్రీహరి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి, ఎండీ డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, గ్రామీణ క్రీడలను బలోపేతం చేయడం మరియు గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా సీఎంకప్‌ను నిర్వహించడం తెలంగాణ క్రీడాశాఖ యొక్క ప్రశంసనీయమైన ప్రయత్నమని అన్నారు. యువత, విద్యార్థులు ఇతర అసామాజిక కార్యకలాపాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 4.6 లక్షల క్రీడాకారులు నమోదు చేసుకున్నారని, వారిలో 22,000 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఇక పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సమయానుకూల సమాచారం మరియు నవీకరణలు అందించేందుకు "సీఎం కప్ గేమ్స్"లో నిలమణి మొబైల్ యాప్‌ను ఏఐ ఆధారిత కాల్ సెంటర్‌తో అనుసంధానం చేసి 24/7 సమాచారం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. 12 జిల్లాల్లో 44 క్రీడా విభాగాలను కలిగి ఉన్న ఈ పోటీలు ఘన విజయాన్ని సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే సంవత్సరాల్లో ఈ క్రీడలు ఉత్తమ చాంపియన్లను తయారు చేస్తాయని ఆయన ఆశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, ఇతర గౌరవ అతిథులు పాల్గొన్నారు.

## మేం కూడా లడ్డూపై చర్చిద్దామనే కోరుతున్నాం

మొదటి పేజి తరువాయి

అసత్య ప్రచారం చేస్తున్నారని, సీబీఐ దర్యాప్తులో ఎలాంటి కొవ్వు లేదని తేలిందని ఆయన అన్నారు. "ఇందాపూర్ ద్వారా దోచుకోవాలనేది చంద్రబాబు దుర్బుద్ధి. హోంమంత్రి వచ్చి ఏదేదో మాట్లాడుతున్నారు. మేం కూడా వాస్తవాలు తేల్చాలనే తిరుమల లడ్డూపై మండలిలో చర్చిద్దామని కోరుతున్నాం. ఇందాపూర్‌తో హెరిటేజ్ సంస్థ చీకటి ఒప్పందం చేసుకుంది. సభలో బడ్జెట్‌తో పాటు ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే" అని బొత్స అన్నారు. తాము చెబుతున్న దాంట్లో అవాస్తవాలు ఉంటే వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలని బొత్స సవాల్ విసిరారు. ఆధారాలతో సహా తాము నిరూపిస్తామని చెప్పారు. రూ.320కి కొనుగోలు చేసే నెయ్యిని రూ.700కి పెంచడం వెనుక ఉన్న కారణం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని అన్నారు. వీళ్లు చేస్తున్న దోపిడీని బీజేపీ నేతలు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి అధికారంలో ఉండే నైతికత లేదని అన్నారు. గతంలో తిరుమల లడ్డూ ఇస్తే భక్తులు కళ్లకు అద్దుకుని తినేవారని, ఇప్పుడు లడ్డూ ఇస్తే పరిశీలించి చూసి తింటున్నారని బొత్స చెప్పారు. మంత్రి నారా లోకేశ్ తెలిసీ తెలియక మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము పట్టుకోల్పోయామనే భావనలో ఆయన ఉంటే ఉండనివ్వాలని... తమకు ఎలాంటి నష్టం లేదని అన్నారు.

## చైనా రోబోను మనదిగా చూపించి అవమానించారు..

మొదటి పేజి తరువాయి

గల్గోటియాస్ విశ్వవిద్యాలయానికి ఉద్వాసన పలికింది. ఈ వివాదంపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సును అధ్వానంగా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్ ప్రతిభను ప్రపంచానికి చూపకుండా పీఆర్ స్టంట్ చేస్తున్నారని ఆరోపించారు. భారతీయుల డేటాను అమ్మకానికి పెట్టి చైనా ఉత్పత్తులతో షో చేస్తున్నారని విమర్శించారు. చైనా అభివృద్ధి చేసిన రోబోలను మనవిగా చూపించి అవమానాలకు గురి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సమ్మిట్‌ను ఒక జోక్‌గా మార్చారని మండిపడ్డారు. భారతదేశం ప్రతిభను కనబర్చాల్సిన చోట ఈ తీరు దారుణమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏఐ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా దేశాన్ని నవ్వులపాలు చేసిందని అన్నారు. చైనా రోబోలను మనవిగా ప్రదర్శించినందుకు ఆ దేశ మీడియా మనల్ని ఎగతాళి చేస్తోందని అన్నారు. ఇది దేశానికి నిజంగా ఇబ్బందికరమైన పరిణామమని అన్నారు.

## దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి: కిరణ్ రిజిజు ఫైర్

### దేశ వ్యతిరేక శక్తులతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపణ

### రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్న నిషికాంత్ దూబే

### ఆయనపై జీవితకాల నిషేధం విధించాలని డిమాండ్

ఢిల్లీ: లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపించారు. దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని మండిపడ్డారు. దేశీయంగా, విదేశీ పర్యటనల్లో రాహుల్ నక్సలైట్లు, తీవ్రవాదులు, జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో సమావేశాలు జరుపుతున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయాలని కోరుతూ లోక్ సభలో మోషన్ ప్రవేశపెట్టారు. జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక శక్తుల సాయంతో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై జీవితకాల నిషేధం విధించాలని కోరారు.

## ఉపాధి పొందుతున్న ప్రాంతంలోనే నిర్మించి ఇవ్వాలి

హైదరాబాద్: బస్తీలు, మురికివాడల్లో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్న నిరుపేదలకు అదే ప్రాంతంలో భారీ భవన సముదాయాలు నిర్మించి ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ పథకం కిందనే ఆ ఇళ్లను నిర్మిస్తారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదే తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం కింద భారీ ఎత్తున నగరంలో గృహ సముదాయాలు నిర్మించింది. ఇందులో కొన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం అవుతుండగా, కొన్ని దూరంగా ఉన్నాయన్న ఉద్దేశంతో బస్తీ వాసులు వెళ్లేందుకు ఆసక్తి చూపక నిరుపయోగంగా ఉన్నాయి.

దీన్ని దృష్టిలో ఉంచుకుని..లబ్ధిదారులు జీవనోపాధి పొందుతూ ఉంటున్న ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద భారీ భవన సముదాయాలు నిర్మించి కేటాయించాలని సర్కారు నిర్ణయించింది. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీక్యూర్)పరిధిలోని మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పూర్తి చేయటం, పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం రాత్రి సచివాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్‌లతో కలిసి గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు.

5 నుంచి 10 అంతస్తుల వరకు..

హైదరాబాద్‌లోని బస్తీల్లో జీవనం కొనసాగిస్తున్న పేదల కోసం గతంలో దూరంగా 42 వేల ఇళ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని అధికారులు మంత్రుల దృష్టికి తెచ్చారు. చాలాచోట్ల లబ్ధిదారుల ముసుగులో ఇతరులు చేరుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పేదలు జీవనోపాధి పొందుతున్న చోటనే వారికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని మంత్రులు నిర్ణయించారు. ఐదు అంతస్తుల నుంచి పది అంతస్తుల మేర భారీ భవన సముదాయాలు నిర్మించి వారికి కేటాయించాలని నిర్ణయించారు. త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

10 రోజుల్లో నివేదికకు ఆదేశం

క్యూర్ పరిధిలో ఇలాంటి లబ్ధిదారుల సంఖ్య, వారి ఆవాసానికి ఎన్ని భవనాలు నిర్మించాలి, అందుకు అవసరమయ్యే స్థలం తదితర వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని మంత్రులు ఆదేశించారు. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 అంతస్తుల్లో ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకంలో నిర్మించిన ఇళ్లు కూలే స్థితికి చేరినందున, వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే అంశాన్ని పరిశీలించారు. 3 కార్పొరేషన్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఉన్న 28 వేల మంది లబ్ధిదారులకు ఈ నెల చివరిలోగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు.

బోగస్ గుర్తింపు..అర్హులకు ఇళ్లు

అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మార్చి చివరి నాటికి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి వారే వాటిని పూర్తి చేసుకోవడానికి వీలుగా అంతకుముందు ఖర్చు చేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకుని మిగిలిన నిధులను మంజూరు చేయాలని నిర్ణయించారు. చాలాచోట్ల ఇళ్లు తీసుకుని అక్కడ నివాసం ఉండని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని, అలాగే బోగస్ లబ్ధిదారులను కూడా గుర్తించాలని ఆదేశించారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్న అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. డబుల్ బెడ్ రూం నివాస ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.

విస్తీర్ణం సవరించుకోండి..

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారు, గత ప్రభుత్వం అమలులోకి తెచ్చిన గృహలక్ష్మి పథకంలో ఇళ్లు పొందిన వారు, వాటిని ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసి ఉంటే వాటికి ఇప్పుడు ఇందిరమ్మ పథకం కింద పూర్తి చేసేందుకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయితే 400 చ.అడుగులు600 చ.అడుగుల మధ్యలోనే వాటి విస్తీర్ణం ఉండాలనే నిబంధన విధించింది. విస్తీర్ణం తక్కువ ఉంటే నిబంధన మేరకు పెంచుకోవాలని, ఎక్కువ ఉంటే, తగ్గించుకోవాలని పేర్కొంటూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ ఇళ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఉంటే, మిగతా కిస్తీల మొత్తాన్ని విడుదల చేయనున్నట్టు పేర్కొంది. బేస్‌మెంట్ స్థాయిని మించి ఇల్లు నిర్మించి ఉంటే, దానికి బేస్‌మెంట్ కిస్తీ కాకుండా తదుపరి కిస్తీల మొత్తం విడుదల అవుతుందని తెలిపింది. గృహనిర్మాణ శాఖ కార్యదర్శి గౌతమ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, ముగ్గురు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలు వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది: కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు" అని విమర్శించారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. వారు తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ కేసులో అరెస్ట్ చేసిన బాల్క సుమన్‌ను ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు.

## రఫెల్ ఫైటర్ జెట్ ఒప్పందం...

### దేశీయ పరికరాలపై రాజ్‌నాథ్ సింగ్ కీలక సూచన

ఢిల్లీ: రఫెల్ ఫైటర్ జెట్‌లలో 50 శాతం దేశీయ తయారీ పరికరాలు ఉండేలా చూసుకోవాలని ఫ్రాన్స్‌ను కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ కోరారు. ఫ్రాన్స్‌తో రఫెల్ యుద్ధ విమానాల ఒప్పందాన్ని భారత్ కుదుర్చుకోనుంది. ఈ నేపథ్యంలో రఫెల్ ఫైటర్ విమానాలలో భారత తయారీ పరికరాలు ఉండాలని కోరారు. ఇందులో భాగంగా ఆ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యంలో కో-డిజైన్, కో-డెవలప్‌మెంట్, కో-ప్రొడక్షన్ వంటి అంశాలు చేర్చినట్లు తెలుస్తోంది. రూ.3.25 లక్షల కోట్ల అంచనాతో 114 రఫెల్ యుద్ధ విమానాల సరఫరాకు ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రుల స్థాయి వార్షిక సమావేశం బెంగళూరులో జరిగింది. భారత్‌లో తయారీ గురించి రాజ్ నాథ్ సింగ్ చర్చించారు. అలాగే మేకిన్ ఇండియా పరికరాలు ఉండడం గురించి, భారతీయ కంపెనీలకు సాంకేతికత బదిలీ వంటి అంశాలపై మాట్లాడినట్లు తెలుస్తోంది.


## 200 కోట్ల మందికి వినోదం.. శ్రీలంక అధ్యక్షుడే అసలైన హీరో: పీసీబీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు




ఢిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌ను పాకిస్థాన్ దాదాపు బహిష్కరించే దశ నుంచి, ఆ మ్యాచ్ సజావుగా జరిగేలా చూడటంలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సానాయకే కీలక పాత్ర పోషించారని పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ వెల్లడించారు. దిస్సానాయకే "అసలైన హీరో" అని కొనియాడుతూ, ఆయన చొరవ వల్లే దాదాపు 200 కోట్ల మంది ఈ మ్యాచ్ చూసి ఆనందించారని అన్నారు. కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడితో సమావేశమైన అనంతరం నఖ్వీ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్‌తో మ్యాచ్ ఆడాలా? వద్దా? అనే దానిపై మాకు కొన్ని సమస్యలు ఉన్నాయి. నిర్ణయం 50-50గా ఉంది. కానీ, మా ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు మీ ఫోన్ కాల్ రాగానే, ఆయన నన్ను పిలిచి, ఇక సమస్య ఏమీ లేదని, కచ్చితంగా ఆడాలని చెప్పారు. మీ వల్లే మేం ఆ మ్యాచ్ ఆడాం" అని అధ్యక్షుడికి నఖ్వీ కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి 15న జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, ఓపెనర్ ఇషాన్ కిషన్ (40 బంతుల్లో 77 పరుగులు) మెరుపు ఇన్నింగ్స్ తోడవడంతో 20 ఓవర్లలో 175 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 114 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో భారత్ వరుసగా మూడు గెలుపులు సాధించి సూపర్-8 దశకు అర్హత సాధించింది. మరోవైపు, ఈ ఓటమితో పాకిస్థాన్ సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. టోర్నీ నుంచి బంగ్లాదేశ్‌ను ఐసీసీ తప్పించడంతో, వారికి మద్దతుగా పాక్ ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తామని మొదట హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే, శ్రీలంక అధ్యక్షుడి దౌత్యపరమైన చొరవతో చివరి నిమిషంలో ఈ వివాదం సద్దుమణిగింది.

## నామకరణ మరియు పలు వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న...

NHPS జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.






**ఫిబ్రవరి 20 (హంస కలంన్యూస్):** గద్వాల నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో జరిగిన, పలు వివాహ మరియు నామకరణ మహోత్సవ వేడుకల్లో, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్, వివిధ మండలాల అధ్యక్షులు, మరియు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న, ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి గారు, మరియు శాసనసభ్యులు శ్రీ విజయుడు





**ఫిబ్రవరి 20 (హంస కలంన్యూస్):** అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం కేంద్రంలో శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ నందు, కురువ కేశన్న గారి కుమారుడు చంద్రశేఖర్ వెడ్స్ పర్ణిక,వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన,ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారు, హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు మరియు శుభకార్యాలకు, హాజరైన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి.

బాసు హనుమంతు నాయుడు గారు






**ఫిబ్రవరి 20 (హంస కలంన్యూస్):** ఈరోజు గద్వాల నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలలో, జరిగిన పలు వివాహ వేడుకలకు బాసు హనుమంతు నాయుడు గారు హాజరై,నూతన వధూవరులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మరియు వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## గృహ ప్రవేశ, మరియు వివాహ వేడుకలలో పాల్గొన్న,బండ్ల సాయి సాకేత్ రెడ్డి.





**ఫిబ్రవరి 20 (హంస కలంన్యూస్):** ఈరోజు గద్వాల నియోజకవర్గం - మల్దకల్ మండలం స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం మల్దకల్ లో - ఉలిగేపల్లి- గట్టు మండలం నాగర్ దొడ్డి - బింగిదొడ్డి తండా- గొర్లఖాన్ దొడ్డి - అంతంపల్లి - కేటిదొడ్డి మండల కేంద్రంలోని సవుడు క్యాంపు - గద్వాల పట్టణంలోని వివిధ ఫంక్షన్ హల్ లలో జరిగిన పలు వివాహ, గృహ ప్రవేశ, వేడుకలకు హాజరై నూతన వధూవరులకు / ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు శ్రీ బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గారి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి. బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట చాగదోన సర్పంచ్ వీరేష్ కుమార్, కురుమన్న, పెద్దపల్లి అజయ్,ఉరుకుందు పాగుంట నవీన్ కుమార్ రెడ్డి,యుగంధర్ గౌడ్, కొండయ్య, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష వాహనంపై శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం



తిరుపతి, **ఫిబ్రవరి 20 (హంస కలంన్యూస్):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన శుక్రవారం ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కల్పవృక్ష వాహనంపై ఉదయం 8 గంటలకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**కల్పవృక్ష వాహనం ఐహిక ఫల ప్రాప్తి :** క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం తిరుమాడ వీధులలో భక్తులకు తనివితీరా దర్శనమిస్తాడు శ్రీనివాసుడు. కాగా సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది. రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు సర్వభూపాలవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. వాహనసేవలో ఎల్ ఏసీ ప్రెసిడెంట్ శ్రీ ఏ వి రెడ్డి, అర్చకులు, ఏఈవో శ్రీ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్స్ శ్రీ నిరంజన్, శ్రీ హరికృష్ణ, పలువురు అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. టిటిడి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే విడుదల చేయబడినది

# ఆలంపూర్ సబ్ డివిజన్ కు చెందిన ఏఈ 'అవినీతి' అడ్డా

గద్వాల్ జిల్లా బ్యూరో **ఫిబ్రవరి 20 (హంస కలంన్యూస్):** బినామీల పేరుతో కాంట్రాక్టర్ అవతారం.. రైతు వద్ద 90 వేల లంచం! ప్రజలకు సేవ చేయాల్సిన అధికారి అక్రమార్జనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. ఆలంపూర్ సబ్ డివిజన్ పరిధిలోని ఓ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (రాజు) తీరు ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. విధి నిర్వహణను పక్కనపెట్టి, తన స్వలాభం కోసం నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### బినామీల పేరుతో కాంట్రాక్టులు

సదరు ఏఈ అధికార ముసుగులో తానే స్వయంగా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌గా అవతారమెత్తారు. తన బినామీల పేర్లతో కాంట్రాక్టులు దక్కించుకుంటూ, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా విద్యుత్ లైన్లు వేయించి భారీగా లబ్ధి పొందుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి, పనులు మంజూరు చేయడమే కాకుండా తానే కాంట్రాక్టర్ అవతారమెత్తి పనులు చేయడం శాఖా పరమైన నిబంధనలను ఉల్లంఘించడమేనని స్థానికులు విమర్శిస్తున్నారు.

### 90 వేల లంచం.. సెటిల్మెంట్ల పర్వం

ఓఆర్సీ (రా=జ) అమౌంట్ మాఫీ చేయాలంటూ వచ్చిన ఒక సామాన్య రైతును సదరు ఏఈ ఏకంగా రూ. 90 వేలు లంచం డిమాండ్ చేశారు. పని పూర్తి చేయకుండానే డబ్బులు తీసుకుని, ఆ తర్వాత అడ్డం తిరగడంతో విషయం రచ్చకెక్కింది. చివరకు ఒక మధ్యవర్తి ద్వారా ఈ వ్యవహారాన్ని సర్దుబాటు చేసి, సెటిల్మెంట్ చేసుకున్నట్లు సమాచారం.

### కాజేసిన ఆఫ్ లైన్ సొమ్ము

అధికార గర్వంతో సదరు అధికారి ఆఫ్ లైన్ ద్వారా వచ్చిన భారీ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా దారి మళ్లించి, కాజేసినట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నా, ఉన్నతాధికారులు మాత్రం ఈ వ్యవహారంపై మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### విచారణ కోరుతున్న బాధితులు

కిందిస్థాయి సిబ్బంది అక్రమాలపై ఫిర్యాదులు అందుతున్నా, చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు విఫలమవుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులు, ఉన్నతాధికారులు స్పందించి, సదరు ఏఈ బినామీ కాంట్రాక్టులు, అక్రమ వసూళ్లపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# శిక్షణ పూర్తి చేసుకొని గద్వాల జిల్లాకు చేరిన పోలీస్ జాగిలం ఆర్య

**ఫిబ్రవరి 20 (హంస కలంన్యూస్):** జోగులాంబ గద్వాల్ జిల్లాకు కేటాయించబడిన, పోలీస్ జాగిలం ఆర్య తో, డాగ్ హ్యాండిలర్ భీమేష్, ఎ.ఆర్.పిసి - 2929, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి రవికుమార్, ఎ.ఆర్.పిసి - 2721, ఆర్.ఐ. లు నరేష్, వెంకటేష్ లు మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపిఎస్.,గారిని కలవడం జరిగినది. ఐఐటిఏ మొయినాబాద్ నందు ఎనిమిది నెలల బేసిక్ ట్రైనింగ్ ను పూర్తి చేసుకున్న ఆర్య జోగులాంబ గద్వాల జిల్లాకు కేటాయించినట్లు, ఆర్య ప్రేలుడు పదార్థాలు కనుగొనడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందినట్లు ఆర్.ఐ. నరేష్ గారు ఎస్పీ గారికి తెలిపారు.అనంతరం పోలీస్ జాగిలానికి హ్యాండిలర్ గా వ్యవహరిస్తున్న ఎ.ఆర్ కానిస్టేబుల్ భీమేష్ ఆర్డర్ ప్రకారం పోలీస్ జాగిలం ఆర్య, జిల్లా ఎస్పీ గారికి రిపోర్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ... ప్రస్తుతం జిల్లాకు కేటాయించబడిన ఎక్స్ ప్లోసివ్ డిటెక్టర్ జాగిలం ఆర్య తో పాటు ఒక నార్కోటిక్ జాగిలం జిమ్మీ మరియు రెండు ట్రాకర్స్ చార్లీ, హనీ జాగిలాలు ఉన్నట్లు తెలిపారు. జాగిలాలకు వసతి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, కాలానుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సంరక్షించాలని డాగ్ హ్యాండిలర్, డాగ్



స్క్వాడ్ ఇన్చార్జి లకు తెలిపారు. అలాగే నూతనంగా చేరిన ఎక్స్ ప్లోసివ్ డిటెక్టర్ ఆర్యతో జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ విభాగం మరింత అప్రమత్తంగా సమర్థవంతంగా సేవలందించేందుకు సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపిఎస్., గారితో పాటు అదనపు ఎస్పీ కె. శంకర్ గారు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నరేష్, వెంకటేష్ గారు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి గారు, డాగ్ హ్యాండ్లర్ భీమేష్, డాగ్ స్క్వాడ్ ఇన్చార్జి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల మున్సిపాలిటీ ఆదర్శవంతమైన మున్సిపాలిటీ గా తీర్చిదిద్దాం






**ఫిబ్రవరి 20 (హంస కలంన్యూస్):** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల మున్సిపాలిటీ నందు గద్వాల మున్సిపాలిటీ నూతనంగా,మున్సిపల్ చైర్ పర్సన్ గా శ్రీమతి శ్రీ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్ గారు,నేడు పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు హాజరయ్యారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ గారు మొదటి సంతకం చేసి పదవికి బాధ్యతలు స్వీకరించిన జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ గారికి బ్రాహ్మణులు, ముస్లిం మత పెద్దలు, చర్చి పాస్టర్లు ఆశీర్వదించడం జరిగినది. నూతనంగా మున్సిపల్ చైర్ పర్సన్ బాధ్యతలు స్వీకరించిన చైర్పర్సన్ గారికి వైస్ చైర్మన్ గారికి గద్వాల ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే గారికి మున్సిపల్ చైర్ పర్సన్ గారు ప్రత్యేకమైన నెమలి దండ తో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. గద్వాల మున్సిపల్ నూతన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ హార్థిక శుభాకాంక్షలు... గద్వాల పట్టణ ప్రజలు మీపై మీకు ఓట్లు వేసి కౌన్సిలర్ గా అవకాశం కల్పించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డ్ అభివృద్ధికి కృషి చేయాలి ప్రజలకు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గారి, జిల్లా మంత్రివర్యులు రాష్ట్ర మంత్రివర్యులు సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి గద్వాల మున్సిపాలిటీ భవిష్యత్తులో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో మున్సిపాలిటీ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

### గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ ......


గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ గా నా పై నమ్మకం నుంచి నాకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గారికి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు.... గద్వాల పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ గద్వాల పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్య ,దీపాలు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి వార్డ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి వాడు అభివృద్ధితోపాటు గద్వాల పట్టణ అభివృద్ధికి నా వంతు సహాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే గారి సహకారంతో భవిష్యత్తులో గద్వాల మున్సిపాలిటీ రాష్ట్రంలోని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం వహించే అధికారులను ఉపేక్షించేది లేదు

జిల్లా కలెక్టర్ బి యం సంతోష్.




**ఫిబ్రవరి 20 (హంస కలంన్యూస్):** శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ ఆర్డీవో స్థాయిలోనే 1370 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, సంబంధిత మండలాల రెవెన్యూ అధికారులు కూడా తమ పరిధిలోని భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. కుల, ఆదాయ, తదితర ధ్రువీకరణ పత్రాలతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను కూడా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ల్యాండ్స్ సర్వే విషయంలోనూ నిర్లక్ష్యం వహించకుండా లైసెన్స్ సర్వేయర్ల సహకారం కూడా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. భూ నిర్వాసితుల పునరావాస కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను కూడా సంబంధిత శాఖల అధికారుల సహకారంతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలి అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఎస్ఐ ఆర్ మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సంబంధిత సూపర్వైజర్స్, బిఎల్ వోల కు రెవిన్యూ అధికారులు సహకరించాలన్నారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలను తహసిల్దారులు తరచూ సందర్శిస్తూ తనిఖీలు చేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహించే అధికారులను ఉపేక్షించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, సర్వే ఏడి నూకరాజు, ఆయా మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆదిత్య రెడ్డి

వనపర్తి ప్రతినిధి, **ఫిబ్రవరి 20 (హంస కలంన్యూస్):** గోపాల్ పేట్ మండలం తాడిపత్రి గ్రామానికి చెందిన అరుణ్ గౌడ్ చెల్లెలు వివాహం గోపాల్ పేట్ పద్మావతి ఫంక్షన్ హాల్ లో జరిగింది ఇట్టి వివాహానికి తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున, గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ప్రముఖుడి పేరు లీక్ చేయకుండా దాస్తున్న సన్నీలియోన్

శృంగార తారగా ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ తెచ్చుకున్న సన్నీలియోన్ ఇప్పుడు పూర్తిగా ఆ ప్రపంచానికి దూరమైన సంగతి తెలిసిందే.

శృంగార తారగా ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ తెచ్చుకున్న సన్నీలియోన్ ఇప్పుడు పూర్తిగా ఆ ప్రపంచానికి దూరమైన సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో తన కెరీర్ ని నిర్మించుకునేందుకు ఈ భామ తపించింది. దీనికి తన భర్త డేనియల్ వెబర్ పూర్తి సహకారం అందించారు. సన్నీలియోన్ ఇప్పటికే చార్ట్ బస్టర్ సింగిల్ ఆల్బమ్స్ లో నర్తించడమే గాక, బాలీవుడ్ లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించింది. టాలీవుడ్ సహా సౌత్ లోను సన్నీలియోన్ మెరుపుల గురించి తెలిసిందే. మంచు మనోజ్ కరెంట్ తీగ చిత్రంలోను సన్నీలియోన్ కీలక పాత్రలో నటించింది. సన్నీ మేని విరుపులకు తెలుగు యువత ఫిదా అయిపోయింది. ఒప్పందం కుదిరింది.. 29 బాధ్యత వారిదే!! అయితే ప్రత్యేక గీతాల స్పెషలిస్టుగా, నటిగాను పాపులరైన సన్నీలియోన్ అనూహ్యంగా తన కిడ్స్ కోసం బిగ్ బ్రేక్ కూడా తీసుకుంది. దత్తత తీసుకున్న చిన్నారితో పాటు సరోగసీలో జన్మించిన పిల్లల కోసం సన్నీలియోన్ మాతృమూర్తిగా బాధ్యతలు చేపట్టింది. తన జీవితంలో కీలక సమయాన్ని పిల్లల పెంపకం కోసం కేటాయించింది. తద్వారా మాతృత్వంలోని ఆనందాన్ని ఆస్వాధిస్తోంది. సన్నీలియోన్ ఇంతకుముందే వ్యవస్థాపకురాలిగాను మారింది. స్టార్ స్టక్ పేరుతో సౌందర్య ఉత్పత్తుల రంగంలోకి ప్రవేశించింది. ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలుగుతోంది. మరోవైపు సన్నీలియోన్ సొంత బ్యానర్ ప్రారంభించి, అందులో సినిమాలను కూడా నిర్మిస్తోంది. ప్రస్తుతం సినీ నిర్మాతగా విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వం వహించే బయోపిక్ సిరీస్‌ను ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ తన భర్త డేనియల్ వెబర్‌తో కలిసి స్థాపించబడిన సన్‌సిటీ బ్యానర్ నిర్మిస్తుంది. విక్రమాదిత్య మోత్వానే సహ నిర్మాతగా వ్యవహరిస్తారు. లిటిల్ హార్ట్స్.. ఓవర్సీస్ లెక్క ఎంతవరకు వచ్చిందంటే? ఒక అద్భుతమైన జీవితకథను వెబ్ సిరీస్ గా అందించడం ఉత్సాహం పెంచుతోందని సన్నీలియోన్ ఆనందం వ్యక్తం చేస్తోంది. నిజ ఘటనల ఆధారంగా ఈ సిరీస్‌ని రూపొందిస్తుండడంతో మోత్వానీ లాంటి సీనియర్ దర్శకుడు దీనిని ఉత్కంఠగా ఓటీటీ తెరపై చూపించగలరని సన్నీ నమ్మకాన్ని వ్యక్తం చేస్తోంది. అయితే తాను నిర్మించే వెబ్ సిరీస్ ఎవరి జీవితం ఆధారంగానో ఇంకా చెప్పలేదు. ఆ ప్రముఖుడి పేరును కనీసం రివీల్ చేయకుండా సన్నీ దాచేస్తోంది. అయితే బయోపిక్ కేటగిరీలో వెబ్ సిరీస్ అనగానే అందరిలో క్యూరియాసిటీ పెరుగుతుంది. ఆ రకంగా హైప్ పెంచాలనే ప్రయత్నం సఫలమవ్వాలంటే ప్రతి సన్నివేశం ఉత్కంఠను కలిగించేలా, గ్రిప్పింగ్ గా స్క్రీన్ ప్లేని ఎలివేట్ చేయడంలో మోత్వానీ పనితనం ప్రదర్శించాల్సి ఉంటుంది. వెబ్ సిరీస్ లకు ప్రపంచవ్యాప్తంగా రీచ్ ఉంటుంది గనుక నిర్మాతగా సన్నీలియోన్ పేరు, దర్శకుడిగా మోత్వానీ పేరు మార్మోగడం ఖాయం.






## సీక్వెల్ కోసం 3 ఏళ్లు ఆగాల్సిందే..?



తేజ సజ్జ మిరాయ్ సినిమా అతని ఖాతాలో మరో సూపర్ హిట్ ఇచ్చింది. యూఎస్ లో 1 మిలియన్ తో పాటు ఓవరాల్ గా 100 కోట్ల క్లబ్ లో చేరి అదరగొట్టేసింది. తేజ సజ్జ మిరాయ్ సినిమా అతని ఖాతాలో మరో సూపర్ హిట్ ఇచ్చింది. యూఎస్ లో 1 మిలియన్ తో పాటు ఓవరాల్ గా 100 కోట్ల క్లబ్ లో చేరి అదరగొట్టేసింది. కార్తీక్ ఘట్టమనేని డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో తేజ సజ్జతో పాటు మంచు మనోజ్ కూడా నటించాడు. సినిమాలో తిరిక నాయర్, శ్రీయ శరణ్ లు ఇంపార్టెంట్ రోల్ చేశారు. సినిమాపై ముందు నుంచి బజ్ ఉండగా రిలీజైన మొదటి షో నుంచి పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఐతే మిరాయ్ సినిమాలో ప్రభాస్ వాయిస్ ఓవర్ సినిమాకు హ్యూజ్ క్రేజ్ తీసుకొచ్చింది. ఆ ప్రముఖుడి పేరు లీక్ చేయకుండా దాస్తున్న సన్నీలియోన్ రానా ఎంట్రీ కూడా సర్ ప్రైజ్.. సినిమా చూసిన రెబల్ ఫ్యాన్స్ ప్రభాస్ వాయిస్ ని సూపర్ ఎంజాయ్ చేశారు. ఐతే సినిమా చివర్లో మిరాయ్ 2 కూడా అనౌన్స్ చేశారు. అందులో రానా విలన్ గా నటిస్తాడన్న క్లూ కూడా ఇచ్చాడు. రానా ఎంట్రీ కూడా సినిమాలో సర్ ప్రైజ్ చేసింది. ఐతే అది ఎండ్ టైటిల్స్ లో కాకుండా ఇంకాస్త ముందు పెడితే బాగుంటుందని అనుకుంటున్నారు. ఇదిలాఉంటే మిరాయ్ 2 సినిమా అనౌన్స్ అయితే చేశారు కానీ అది చేయడానికి చాలా టైం పట్టేలా ఉందనిపిస్తుంది. ఒప్పందం కుదిరింది.. 29 బాధ్యత వారిదే!! ఎందుకంటే మిరాయ్ సీక్వెల్ కన్నా ముందు కార్తీక్ ఆల్రెడీ కమిటైన మెగాస్టార్ చిరంజీవి, బాబీ సినిమా కెమెరా వర్క్ చేయాలి. మరోపక్క తేజ సజ్జ ఆల్రెడీ జాంబి రెడ్డి 2 చేయాల్సి ఉంది. జాంబి రెడ్డి ఫుల్ లెంగ్త్ రోల్ కాగా.. జై హనుమాన్ అదే హనుమాన్ 2 సినిమాలో కూడా తేజ సజ్జ కచ్చితంగా ఉంటాడనిపిస్తుంది. ఈ రెండు సీక్వెల్స్ తీసిన తర్వాతే తేజ సజ్జ మిరాయ్ 2 చేసే ఛాన్స్ ఉంది. 2028 లో మిరాయ్ 2.. ఐతే కార్తీకేయ రీసెంట్ ఇంటర్వ్యూలో మిరాయ్ 2 కి రెండేళ్లు టైం పడుతుందని అన్నాడు. అంటే సినిమా సెట్స్ మీదకు వెళ్లడానికే దాదాపు 2027 దాకా వెళ్తుందట. నెక్స్ట్ సినిమా రిలీజ్ మరో ఏడాది అవుతుంది. సో 2028 లో మిరాయ్ 2 ఉండే ఛాన్స్ ఉంది. మిరాయ్ 2 చూడాలంటే మరో 3 ఏళ్లు వెయిట్ చేయాల్సి ఉంటుంది. తప్పకుండా మిరాయ్ 2 మరో లెవెల్ లో ఉంటుందని అంటున్నాడు కార్తీక్ ఘట్టమనేని. తేజ సజ్జ కూడా ఈ 2, 3 ఏళ్లలో జాంబి రెడ్డి 2తో పాటు జై హనుమాన్ పూర్తి చేస్తాడు. మిరాయ్ 2 లో తేజ సజ్జ రానాతో ఢీ కొడుతున్నాడు. మిరాయ్ 1 లో మంచు మనోజ్ ని ఢీ కొట్టిన తేజ ఈసారి భళ్లాలదేవతో ఫైట్ చేయబోతున్నాడు.

## లిటిల్ హార్ట్స్.. ఓవర్సీస్ లెక్క ఎంతవరకు వచ్చిందంటే?

తెలుగు రాష్ట్రాలతోపాటు ఓవర్సీస్ లో కూడా లిటిల్ హార్ట్స్ మూవీ దూసుకుపోతోంది. రిలీజ్ అయిన తొలి రోజు నుంచి ఓ రేంజ్ లో కలెక్షన్లు సాధిస్తోంది. లిటిల్ హార్ట్స్.. కొన్ని రోజులుగా ఎక్కడ చూసినా ఆ మూవీ కోసమే చర్చ నడుస్తోంది. చిన్న సినిమాగా విడుదలైన ఆ రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా.. పెద్ద విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను అందుకుంటోంది. ఇప్పటికే ఎన్నో రికార్డులు బద్దలు కొట్టి.. సరికొత్త రికార్టులు నెలకొల్పుతోంది. ఎన్నో ఫీట్లను సాధిస్తోంది. తెలుగు రాష్ట్రాలతోపాటు ఓవర్సీస్ లో కూడా లిటిల్ హార్ట్స్ మూవీ దూసుకుపోతోంది. రిలీజ్ అయిన తొలి రోజు నుంచి ఓ రేంజ్ లో కలెక్షన్లు సాధిస్తోంది. నెవ్వర్ బిఫోర్ అనేలా సందడి చేస్తోంది. తాజాగా సినిమా అరుదైన ఘనతను అందుకుంది. నార్త్ అమెరికాలో వన్ మిలియన్ డాలర్స్ క్లబ్ లోకి చేరి లిటిల్ హార్ట్స్ ఔరా అనిపించింది. ఆ ప్రముఖుడి పేరు లీక్ చేయకుండా దాస్తున్న సన్నీలియోన్ మొత్తానికి ఒక ప్రతిష్టాత్మక మైలురాయిని అందుకుని.. అతిపెద్ద బ్లాక్ బస్టర్స్ లో ఒకటిగా నిలిచింది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలకు ఎల్లప్పుడూ తెలుగు డయాస్పోరా నుంచి అద్భుతమైన రెస్పాన్స్ లభిస్తుందని నిరూపించింది. లిటిల్ హార్ట్స్ వంటి చిన్న సినిమాలు ఇప్పటి వరకు చాలా తక్కువగా వన్ మిలియన్ డాలర్ క్లబ్ ఫీట్ ను అందుకున్నాయి. అదే సమయంలో ఇప్పటివరకు లిటిల్ హార్ట్స్ మూవీ ఇండియాలో రూ.24.90 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఓవర్సీస్ నుంచి రూ.9 కోట్లకు పైగా వరకు వసూలు చేసినట్లు సమాచారం. వరల్డ్ వైడ్ గా ఇప్పటి వరకు రూ.34 కోట్ల గ్రాస్ వసూలు చేసిందని.. రూ.30 కోట్ల లాభాన్ని అందుకుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఒప్పందం కుదిరింది. 29 బాధ్యత వారిదే!! కాగా సినిమా విషయానికొస్తే.. 90%o% మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ ఫేమ్ మౌళి తనుజ్, అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్ మూవీ ఫేమ్ శివాని నాగారం లీడ్ రోల్స్ లో నటించారు. రాజీవ్ కనకాల, నరేష్, వాసుకి, సత్య కృష్ణన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. యంగ్ డైరెక్టర్ సాయి మార్తాండ్ సినిమాకు దర్శకత్వం వహించారు. 90%o% మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ నిర్మాతగా వ్యవహరించారు. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై ఆయన రూపొందించగా.. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్లు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ హక్కులను కొనుగోలు చేశారు. వరల్డ్ వైడ్ గా సెప్టెంబర్ 5న గ్రాండ్ గా రిలీజ్ చేశారు. భారీ హిట్ ను సొంతం చేసుకున్నారు. పెద్ద ఎత్తున ప్రాఫిట్స్ అందుకుంటున్నారు.

## 2025 బ్లాక్ బస్టర్.. సూపర్ హిట్ సినిమాల లెక్క ఇదే..!




టాలీవుడ్ లో సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ సినిమాల లెక్క తెలుసుకోవాలని ఆడియన్స్ కు ఉంటుంది. టాలీవుడ్ లో సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ సినిమాల లెక్క తెలుసుకోవాలని ఆడియన్స్ కు ఉంటుంది. 2025 సెప్టెంబర్ వరకు రిలీజైన సినిమాల్లో ఏ సినిమా బ్లాక్ బస్టర్ హిట్.. ఏది సూపర్ హిట్.. ఏది హిట్ సినిమాగా నిలిచాయో చూసేద్దాం.. ఈ ఇయర్ సంక్రాంతికి వస్తున్నాం అంటూ సంక్రాంతికి వచ్చి సెన్సేషనల్ హిట్ అందుకున్నారు మన విక్టరీ వెంకటేష్. వెంకటేష్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వచ్చిన ఈ సినిమాను దిల్ రాజు నిర్మించారు. ఈ సినిమా ఈ ఇయర్ బ్లాక్ బస్టర్ హిట్ సినిమాల ఖాతా తెరచింది. ఈ మూవీ వెంకటేష్ ఖాతాలో 300 కోట్ల కలెక్షన్స్ రాబట్టిన సినిమాగా చరిత్ర సృష్టించింది. ఆ ప్రముఖుడి పేరు లీక్ చేయకుండా దాస్తున్న సన్నీలియోన్ నాగ చైతన్య కెరీర్ లో 100 కోట్ల సినిమా.. ఇక ఈ సినిమా తర్వాత నాగ చైతన్య తండేల్ సినిమా సూపర్ హిట్ మూవీగా నిలిచింది. చందు మొండేటి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటించింది. నాగ చైతన్య కెరీర్ లో మొదటి 100 కోట్ల సినిమాగా ఇది నిలిచింది. ఇక నాని నిర్మాణంలో వచ్చిన కోర్ట్ సినిమా కూడా బ్లాక్ బస్టర్ సినిమాగా నిలిచింది. రాం జగదీష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో హర్ష్ రోషన్, శ్రీదేవి నటించారు. ప్రియదర్శి ఈ సినిమాలో ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశాడు. ఒప్పందం కుదిరింది.. 29 బాధ్యత వారిదే!! ఇక ఈ ఇయర్ సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి మ్యాడ్ స్క్వేర్. మ్యాడ్ సీక్వెల్ గానే వచ్చినా వేరే కథతో తెరకెక్కించి నవ్వులు పండించారు. ఫలితంగా సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఇక అదే వరుసలో నాని హిట్ థర్డ్ కేస్ కూడా హిట్ అయ్యింది. శైలేష్ కొలను ఈ సినిమాను క్రైం థ్రిల్లర్ గానే కానీ కమర్షియల్ ఎలిమెంట్స్ తో తీసి హిట్ అందుకున్నారు. శ్రీ విష్ణు సింగిల్ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమా కూడా ఆడియన్స్ కి సూపర్ ఎంటర్టైన్మెంట్ ఇచ్చింది. లిటిల్ హార్ట్స్.. ఓవర్సీస్ లెక్క ఎంతవరకు వచ్చిందంటే? కుబేర సినిమా హిట్.. సమంత నిర్మించిన శుభం సినిమా కూడా సక్సెస్ అయ్యింది. ట్రాలాలా బ్యానర్ లో సమంత మేడిన్ మూవీగా శుభం ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాను ప్రవీణ్ కండ్రేగుల డైరెక్ట్ చేశాడు. ధనుష్ శేఖర్ కమ్ముల కాంబో సినిమా కుబేర సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఈ సినిమాలో కింగ్ నాగార్జున దీపక్ రోల్ లో సర్ ప్రైజ్ చేశారు. ఇక రీసెంట్ గా రిలీజై బ్లాక్ బస్టర్ సినిమాగా నిలిచింది లిటిల్ హార్ట్స్. ఈ సినిమా యువ టీం అంతా కలిసి రెండున్నర కోట్లతో సినిమా తీసి 50 కోట్ల దాకా కలెక్షన్స్ రాబట్టారు. ఈ ఇయర్ బ్లాక్ బస్టర్ కా బాప్ అంటే ఇప్పటివరకు లిటిల్ హార్ట్స్ సినిమా అనే చెప్పొచ్చు. %ూశ్రీంశీ =ఝు౧% – గ్లామర్ తో కట్టిపడేస్తున్న దిశాపటాని.. ఫోటోలు వైరల్! మిరాయ్, కిష్కింధపురి సినిమాలు.. ఇక లాస్ట్ వీక్ రిలీజైన మిరాయ్, కిష్కింధపురి సినిమాలు కూడా సక్సెస్ ఫుల్ గానే రన్ అవుతున్నాయి. రెండు సినిమాలు హిట్ టాక్ తెచ్చుకోగా ఏది బ్లాక్ బస్టర్ గా నిలుస్తుంది. ఏది జస్ట్ హిట్ గా ఉంటుంది అన్నది ఫైనల్ రన్ లో తెలుస్తుంది. ఇక ఈ ఇయర్ డబ్బింగ్ సినిమాలు కూడా తెలుగు బాక్సాఫీస్ పై సత్తా చాటాయి. హిందీలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన ఛావా సినిమా తెలుగులో మంచి ప్రేక్షకాదరణ పొందింది. ఇక రిటర్న్ ఆఫ్ డ్రాగన్ సినిమా కూడా హ్యూజ్ బ్లాక్ బస్టర్ అయ్యింది. మహావతార్ నరసింహ సినిమా.. హొంబలే బ్యానర్ నుంచి వచ్చిన మహావతార్ నరసింహ సినిమా ఎపిక్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. 30 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా 300 కోట్ల పైన కలెక్ట్ చేసి డబ్బింగ్ సినిమాల్లో హ్యూజ్ హిట్ అందుకుంది. ఇదే వరుసలో మలయాళంలో తెరకెక్కిన లోక సినిమా తెలుగులో కొత్త లోకగా వచ్చింది. ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇవే కాదు నెక్స్ట్ రాబోతున్న ఓజీ సినిమా కాంతారా ప్రీక్వెల్ తో పాటు అఖండ 2 ఇలా రిలీజ్ కాబోయే సినిమాల్లో కూడా అంచనాలు భారీగా ఉన్నాయి. వీటిలో ఏది సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ అవుతుంది అన్నది చూడాలి.


# ఆ ప్రముఖుడి పేరు లీక్ చేయకుండా దాస్తున్న సన్నీలియోన్

**శృంగార తారగా ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ తెచ్చుకున్న సన్నీలియోన్ ఇప్పుడు పూర్తిగా ఆ ప్రపంచానికి దూరమైన సంగతి తెలిసిందే.**

శృంగార తారగా ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ తెచ్చుకున్న సన్నీలియోన్ ఇప్పుడు పూర్తిగా ఆ ప్రపంచానికి దూరమైన సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో తన కెరీర్ ని నిర్మించుకునేందుకు ఈ భామ తపించింది. దీనికి తన భర్త డేనియల్ వెబర్ పూర్తి సహకారం అందించారు. సన్నీలియోన్ ఇప్పటికే చార్ట్ బస్టర్ సింగిల్ ఆల్బమ్స్ లో నర్తించడమే గాక, బాలీవుడ్ లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించింది. టాలీవుడ్ సహా సౌత్ లోను సన్నీలియోన్ మెరుపుల గురించి తెలిసిందే. మంచు మనోజ్ చిత్రంలోను సన్నీలియోన్ కీలక పాత్రలో నటించింది. సన్నీ మేని విరుపులకు తెలుగు యువత ఫిదా అయిపోయింది. ఒప్పందం కుదిరింది. 29 బాధ్యత వారిదే!! అయితే ప్రత్యేక గీతాల స్పెషలిస్టుగా, నటిగాను పాపులరైన సన్నీలియోన్ అనూహ్యంగా తన కిడ్స్ కోసం బిగ్ బ్రేక్ కూడా తీసుకుంది. దత్తత తీసుకున్న చిన్నారితో పాటు సరోగసీలో జన్మించిన పిల్లల కోసం సన్నీలియోన్ మాతృమూర్తిగా బాధ్యతలు చేపట్టింది. తన జీవితంలో కీలక సమయాన్ని పిల్లల పెంపకం కోసం కేటాయించింది. తద్వారా మాతృత్వంలోని ఆనందాన్ని ఆస్వాధిస్తోంది. సన్నీలియోన్ ఇంతకుముందే వ్యవస్థాపకురాలిగాను మారింది. స్టార్ స్టక్ పేరుతో సౌందర్య ఉత్పత్తుల రంగంలోకి ప్రవేశించింది. ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెలుగుతోంది. మరోవైపు సన్నీలియోన్ సొంత బ్యానర్ ప్రారంభించి, అందులో సినిమాలను కూడా నిర్మిస్తోంది. ప్రస్తుతం సినీ నిర్మాతగా విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వం వహించే బయోపిక్ సిరీస్‌ను ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ తన భర్త డేనియల్ వెబర్‌తో కలిసి స్థాపించబడిన సన్‌సిటీ బ్యానర్ నిర్మిస్తుంది. విక్రమాదిత్య మోత్వానే సహ నిర్మాతగా వ్యవహరిస్తారు. లిటిల్ హార్ట్స్.. ఓవర్సీస్ లెక్క ఎంతవరకు వచ్చిందంటే? ఒక అద్భుతమైన జీవితకథను వెబ్ సిరీస్ గా అందించడం ఉత్సాహం పెంచుతోందని సన్నీలియోన్ ఆనందం వ్యక్తం చేస్తోంది. నిజ ఘటనల ఆధారంగా ఈ సిరీస్‌ని రూపొందిస్తుండడంతో మోత్వానీ లాంటి సీనియర్ దర్శకుడు దీనిని ఉత్కంఠగా ఓటీటీ తెరపై చూపించగలరని సన్నీ నమ్మకాన్ని వ్యక్తం చేస్తోంది. అయితే తాను నిర్మించే వెబ్ సిరీస్ ఎవరి జీవితం ఆధారంగానో ఇంకా చెప్పలేదు. ఆ ప్రముఖుడి పేరును కనీసం రివీల్ చేయకుండా సన్నీ దాచేస్తోంది. అయితే బయోపిక్ కేటగిరీలో వెబ్ సిరీస్ అనగానే అందరిలో క్యూరియాసిటీ పెరుగుతుంది. ఆ రకంగా హైప్ పెంచాలనే ప్రయత్నం సఫలమవ్వాలంటే ప్రతి సన్నివేశం ఉత్కంఠను కలిగించేలా, గ్రిప్పింగ్ గా స్క్రీన్ ప్లేని ఎలివేట్ చేయడంలో మోత్వానీ పనితనం ప్రదర్శించాల్సి ఉంటుంది. వెబ్ సిరీస్ లకు ప్రపంచవ్యాప్తంగా రీచ్ ఉంటుంది గనుక నిర్మాతగా సన్నీలియోన్ పేరు, దర్శకుడిగా మోత్వానీ పేరు మార్మోగడం ఖాయం.



## ప్రత్యామ్నాయం అంత ఈజీ కాదే!



కల్కి 2 నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొణే నిష్క్రమణ ఎంత సంచలనమైందో తెలిసిందే. చిత్ర బృందమే దీపికను తొలగించినట్లు అధికారికంగా వెల్లడించింది. దీంతో సుమతి పాత్రని ఇప్పుడే నటితో భర్తీ చేస్తారు? అన్నది ఆసక్తికరంగా మారింది. కానీ ఈ భర్తీ అన్నది అంత సులభం కాదు. తొలుత కల్కి లో హీరోయిన్ గా ఏ నటిని తీసుకోవాలి అనుకున్న సమయంలోనే టీమ్ ఎన్నో ఆలోచనలు చేసింది. పాన్ ఇండియాలో ఇమేజ్ ఉన్న నటి ఎవరు? సుమతి పాత్రకు అన్ని రకాలు న్యాయం చేసే నటి ఎవరవుతారని ఎన్నో రకాలుగా ఆలోచించింది..ఎంతో మంది బాలీవుడ్ భామల్ని పరిశీలించి చివరు దీపికను ఎంపిక చేసారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ కి వేదిక సిద్ధం.. ఫ్యాన్స్ గెట్ రెడీ! పీసీకి ఛాన్సు వచ్చినా నో చెబుతుందా: ఇప్పుడా పాత్రకు కొత్త నటిని తీసుకోవడం అన్నది యూనిట్ కి అంతే సవాల్. మరి ఇప్పుడా పాత్రకు ప్రత్యామ్నాయం ఏంటి? అంటే ప్రియాంక చోప్రాను ఎంపిక చేద్దామన్నా? ఆమె ఒప్పుకునే పరిస్థితి లేదు. ఎంతో టఫ్ షెడ్యూల్ నడుమే ఎస్ ఎస్ ఎంబీ 29 కమిట్ అయింది. ఇండియాలో ఉండి షూటింగ్ చేస్తున్నా? మనసంతా హాలీ వుడ్ పైనే ఉంది. అక్కడ ప్రాజెక్ట్ ల్లో నటిస్తూ మహేష్ సినిమాను బ్యాలెన్స్ చేయడం కష్టంగా ఉన్నా కమిట్ అవ్వడంతో తప్పలేదు. ఇంత బిజీ షెడ్యూల్ నడుమ కల్కి 2898 లో పీసీ చేరే అవకాశం ఎంత మాత్రం లేదు. %ూశ్రీంశీ =ఝు౧% – ఆ ప్రముఖుడి పేరు లీక్ చేయకుండా దాస్తున్న సన్నీలియోన్ ఎవరా లక్కీ హీరోయిన్: కృతిసనన్, కత్రినా కైఫ్ లాంటి వారు ఉన్నా? సుమతి పాత్రకు సెట్ అవ్వరన్నది కొందరి అభిప్రాయం. కొత్త నటిని దించుదామా? సౌత్ హీరోయిన్లను పరిశీలిద్దామన్నా? పాన్ ఇండియా వైడ్ ప్రాజెక్ట్ కాబట్టి వర్కౌట్ అవ్వదు. మార్కెట్ సహా ఇమేజ్ పరంగాను కొంత వరకూ ఏ నటిని ఎంపిక చేసినా ప్రాజెక్ట్ కి కలిసి వచ్చేలా ఉండాలి. అలా చూసుకుంటే బాలీవుడ్ నుంచి ఓ ఇద్దరు భామలు కనిపిస్తున్నారు. అలియాభట్ కి ఆ రేంజ్ ఉంది. ఆర్ ఆర్ ఆర్ చిత్రంతో తెలుగు ఆడియన్స్ కు బాగా సుపరిచిమైన నటి. తెలుగింట సీతమ్మగా ఒక్క సినిమాతోనే రీచ్ అయింది. బాక్సాఫీస్ వద్ద సోలోగానూ సత్తా చాటిన అనుభవం ఉంది. ఒప్పందం కుదిరింది. 29 బాధ్యత వారిదే!! ఛాన్స్ వాళ్లకే ఉందా: అలాగే అనుష్క శర్మ కూడా వర్కౌట్ అవుతుంది. విరాట్ కోహ్లీ భార్య కాబట్టి అనుష్క కు వరల్డ్ వైడ్ పాపులార్టీ ఉంది. ఆ ఇమేజ్ సినిమాకు బాగా కలిసొస్తుంది. మార్కెట్ పరంగా మంచి బిజినెస్ అవుతుంది. కరీనా కపూర్ కూడా ప్రభాస్ సరసన పర్ఫెక్ట్ గా సెట్ అవుతుంది. ప్రభాస్ ఏజ్ ని పర్ఫెక్ట్ గా మ్యాచ్ చేస్తుంది. అనుష్క శెట్టి ప్రభాస్ కి జోడీగా సెట్ అవుతుంది. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో వర్కౌట్ అవ్వదు. అమ్మడి రూపంలో కొన్ని రకాల మార్పుల నేపథ్యంలో ఆమెని ఎంపిక చేస్తే రిస్క్ తీసుకున్నట్లే అవుతుంది. మరి ఇలాంటి పరిస్థితుల్లో సుమతి పాత్రను ఏ నటితో భర్తీ చేస్తారన్నది చూడాలి.